సిద్దిపేట సంగారెడ్డి మెదక్
సోమవారం 02-3-2026 పేజీలు : 08



## పండిత తేజం "విశ్వ"నాథం శివ్వంపేట శాస్త్రుల పట్ల

# శృంగేరి జగద్గురువుల వాత్సల్యం..

### - అరుదైన ఆధ్యాత్మిక అనుబంధం



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 01: తెలంగాణ ప్రాంతంలోని చిన్న గ్రామమైన శివ్వంపేట,వేదశాస్త్ర పాండిత్యానికి కేంద్రబిందువుగా నిలిచిన గ్రామంగా విశిష్ట స్థానం సంపాదించింది.ఈ ప్రాంతానికే ఖ్యాతి తెచ్చిన మహనీయుడు బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మ (విశ్వనాథ శాస్త్రి).వేద, శాస్త్ర,సాహిత్య,వ్యాకరణ,మీమాంస,ఆయుర్వేద రంగాలలో అపార పాండిత్యం సంపాదించి శృంగేరి శారదా పీఠం జగద్గురువుల అనుగ్రహానికి పాత్రులయ్యారు.విశ్వనాథ శాస్త్రి పట్ల అభినవ విద్యాతీర్థ మహాస్వామి వారికి, అలాగే ప్రస్తుత పీఠాధిపతి భారతీతీర్థ మహాస్వామి వారికి విశేష వాత్సల్యం ఉండేది.తెలుగునాట మహాపండితుడిగా కీర్తి గడించిన ఆయనకు హైదరాబాద్‌లో గజారోహణ సత్కారం లభించడం ఆయన పాండిత్యానికి నిదర్శనం.

మిగతా 3లో...

## భక్తుల కొంగుబంగారం

# శ్రీ నల్ల పోచమ్మ తల్లి

-నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు

- శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం

2 లో..





## దేశంలోని యువతలో

# మానసిక అనారోగ్యం

### అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌తో దెబ్బ



కల్వ్ ర్. 1.మార్చి. ప్రజా. జ్యోతిః మేధోపరమైన పనితీరు సైతం తగ్గుతోంది అంతర్జాతీయ అధ్యయనంలో వెల్లడి ఇలా చెప్పుకూంటూ పోతే ఈ అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ జాబితా పెద్దగానే ఉంటుంది. యువతలో ఉత్పాదకత, భావోద్వేగ స్థిరత్వం తగ్గడానికి వీటి వినియోగం ప్రధాన కారణమని ఒక అధ్యయనంలో తేలింది. పని చేసే జనాభా ఎక్కువగా ఉన్న భారత్ వంటి దేశాలకు ఇది ...

మిగతా 5లో...

## పీఎం కిసాన్ 22వ విడత రాకముందే

# లక్షలాది మంది పేర్ల తొలగింపు

2 లో..



# మహా దేవాలయంలో నూతన కౌన్సిలర్లకు ఘన సన్మానం





**మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 01 :**
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సిఎస్ఐ చర్చ్ మహాదేవాలయంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించి నా నూతన కౌన్సిలర్లను ఆదివారం నాడు శాలువాలతో సత్కరించి రెవరెండ్ ఆశీర్వదించారు. మెదక్ లో నూతనంగా 18,19 వ వార్డుల లో కౌన్సిలర్లు సూరజ్ శశాంక్ మరియు గంట సంపత్ లను చర్చ్ గురువులు మరియు కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇరువురి వార్డుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని గురువులు సూచించారు అలాగే మహా దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి అందించాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ నిజాయితీగా వార్డుల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని గురువులు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జాయ్ ముర్రే తదితరులు ఉన్నారు.

# పీఎం కిసాన్ 22వ విడత రాకముందే లక్షలాది మంది పేర్ల తొలగింపు



**కల్హే ర్.1.మార్చ్.ట ప్రజా జ్యోతిః**
సంగారెడ్డి జిల్లాలోని మరియు దేశంలోని సన్నకారు చిన్న కారు రైతులు ఎదురుచూస్తున్న సీఎం కిసాన్ సన్మానిధి యోజన వస్తుందా రాదా అని అయోమయంలో ఉన్నారు కారణం ఏమిటి ఎందుకు ఎలా అనేది తెలియదు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 22వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇంతలో ఒక ప్రధాన వార్త చాలా మంది లబ్ధిదారులకు ఆందోళన కలిగించింది.ప్రభుత్వం వివిధ రాష్ట్రాల్లోని లక్షలాది మంది రైతుల పేర్లను లబ్ధిదారుల జాబితాల నుండి తొలగించింది. ఇప్పుడు ఇందులో మీ పేరు కూడా ఉందా తొలగించారా అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం.రైతుల పేర్లను ఎందుకు తొలగిస్తున్నారు.ఈ పథకంలో పారదర్శకతను నిర్ధారించడానికి ప్రభుత్వం కాలానుగుణంగా లబ్ధిదారుల జాబితాను నవీకరిస్తుంది. అధికారిక పోర్టల్‌లో అందించిన సమాచారం ప్రకారం, తొలగింపుకు రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది భూమి యాజమాన్యానికి సంబంధించినది. ఫిబ్రవరి 1, 2019 తర్వాత తమ భూమిని నమోదు చేసుకున్న రైతుల పత్రాలు, అంటే వారికి అంతకు ముందు వ్యవసాయ భూమి ఉండదు. అయినా వారు పీఎం కిసాన్ సాయం పొందుతూనే ఉన్నాయి. అలాంటి వారి వివరాలు పరిశీలిస్తున్నారు అధికారులు.ఒకే కుటుంబానికి చెందిన ఎక్కువ మంది సభ్యులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం కూడా తొలగింపుకు మరో ప్రధాన కారణం. భార్యాభర్తలు ఇద్దరూ లేదా పెద్దలు, మైనర్ ఇద్దరూ ఒకేసారి పథకం నిధులను పొందుతున్న అనేక కేసులు నమోదయ్యాయి. నిబంధనల ప్రకారం, ఇది పూర్తిగా చట్టవిరుద్ధం, అటువంటి కేసులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే లక్షలాది మంది పేర్లను తొలగించింది కేంద్రం.పెండింగ్ వాయిదాకు సమయం అనుకూలంగా లేక నా కారణం ఏదో తెలియదు.



# భక్తుల కొంగుబంగారం శ్రీ నల్ల పోచమ్మ తల్లి

**-నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు**

**- శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 1ః**
కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి



సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలుసకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంబోజిపల్లి సంతలో 8 లక్షల రూపాయల బంగారు నగల చోరి

**మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు...**

**- ఎస్సై లింగం కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 01 :** మంబోజిపల్లి సంతలో 5 తులాల బంగారు ఆభరణాలు చోరి అయిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన కోల్చారం కు చెందిన చింతలగారి శ్రావణి, భర్త. ప్రవీణ్ లు మెదక్ కు వెళ్ళి తిరిగి వస్తున్న తరుణంలో మంబోజిపల్లిలోని సంతలో కూరగాయలు తీసుకుంటున్న తరుణంలో తమ వద్ద ఉన్న హ్యాండ్బ్యాగ్లో ఉన్న 5 తులాల బంగారు నగలు, నెక్లెస్లు, నల్లపూసల దండ, మాటిలు, చెవి కమ్మలు చోరికి గురయ్యాయని బాధితురాలు మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై లింగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# బీవీఆర్ఐటీలో ముగిసిన బగ్గీల పోటీలు



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)ః**
నర్సాపూర్ లోని బి.వి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నాలుగు రోజులుగా జరిగిన 'ఈ-బాజా సే ఇండియా 2026' పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు వేడుకలకు జిల్లా అదనపు ఎస్పీ సి.ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఊపి రేసింగ్‌ను ప్రారంభించారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.**పూణే విద్యార్థుల హవాః**దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల నుంచి 1500 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో మొత్తం 51 బగ్గీలు రిజిస్టర్ కాగా, 32 బగ్గీలు తుది రేసులో తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీల్లో పూణేకు చెందిన ఎంఐటీ వరల్డ్ పీస్ యూనివర్శిటీ ప్రథమ బహుమతి 1.50 లక్షలు కైవసం చేసుకోగా.. కర్ణాటకకు చెందిన కేఎల్ఈ వర్సిటీ ద్వితీయ స్థానంలో 1లక్ష, కొల్హాపూర్‌కు చెందిన డీవై పాటిల్ కాలేజీ 75000 తృతీయ బహుమతులు సాధించాయి.

**మహిళా జట్టు ప్రతిభ**

భీమవరంలోని శ్రీ విష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు వాహన తయారీ, స్టెబిలిటీ విభాగాల్లో సత్తా చాటి మూడు అవార్డులను గెలుచుకున్నారు. బీవీఆర్ఐటీకి చెందిన డాక్టర్ ముత్తు లాగు 'ద్రోణాచార్య' అవార్డుకు ఎంపికయ్యారు. అంతరం శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ ఆదిత్య విస్సం, జాయింట్ సెక్రటరీ సాయి సుమంత్ మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలో వరుసగా మూడేళ్లుగా ఈ పోటీలు నిర్వహించిన ఘనత తమకే దక్కుతుం దన్నారు. కార్యక్రమంలో ఒలెక్ట్రా ఎం.డి మహేష్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, సే ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రహరి గోడ నిర్మాణ పనులు ప్రారంభం శశికళ తుకారాం కృష్ణపూర్

**కల్హే ర్. 1.మార్చ్. టప్రజా జ్యోతిః**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మండల లోని కృష్ణాపూర్ గ్రామం మెట్టుకుంట తండాలో ఈరోజు కాంపౌండ్ ప్రహరి గోడ నిర్మాణం పనులను.నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి గారి సహకారంతో భూమి యుక్క భూపూజ.కార్యక్రమంలో కల్హే ర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, వార్డ్ మెంబర్లు తదితరులు ప్రజలు.పాల్గొన్నారు.



# జ్ఞానానికి దిక్సూచి శంకరాచార్యులు

**- వైరాగ్య శిఖామణి అవధూత**

**- ఈనెల 5న విగ్రహావిష్కరణ - హాజరుకానున్న మంత్రి**



**జహీరాబాద్, మార్చ్ 01(ప్రజా జ్యోతి న్యూస్):** నియోజకవర్గ ఝరా సంఘం మండలంలో ఆదివారం సనాతన ధర్మ పరిరక్షణలో విశిష్ట స్థానం జగద్గురు ఆది ఆదిశంకరాచార్యులని భారతీయ ఆధ్యాత్మిక లోకంలో చిరస్థాయిగా నిలిచారని సంగారెడ్డి జిల్లా బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ తెలిపారు. అద్భుతమైన జ్ఞానం, తత్వచింతనతో అద్వైత వేదాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, "బ్రహ్మం ఒక్కటే సత్యం" అనే సిద్ధాంతాన్ని బోధించారని పేర్కొన్నారు. ఆశ్రమ ఆవరణం లో ఈ నెల 5న జరిగే దత్తగిరి మహారాజ్ అమర తిథి సందర్భంగా ఆది శంకరాచార్యుల విగ్రహావిష్కరణకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆదిశంకరా చార్యులకు సంబంధించిన 108 విగ్రహాలను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ హాజరుకానున్నారని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, నాయకులు నీలా వెంకటేశం, నాగన్న పాటిల్, అంజన్న వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ లో యధావిధిగా ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 02 : తేదీ సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో యధావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజావాణిపై కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులందరూ సమయపాలనతో తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.



# వనదుర్గమాతను దర్శించుకున్న కమిషనర్ రాహుల్ రాజ్ దంపతులు

మెదక్ (ప్రజాజ్యోతి )01 మార్చి : రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ కమీషనర్ రాహుల్ రాజ్ ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారి నీ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు ఆలయ కార్యనిర్వహణ అధికారి వీరేశం,అర్చకులు శంఖర్ శర్మ ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి ఆలయం ఎంతో చారిత్రాత్మక ఆలయంగా ప్రసిద్ధికెక్కిందని, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి విచ్చేస్తారని భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లు తుందని మహిమాన్విత వన దుర్గ భవాని అమ్మవారి ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆకాంక్షించారు.




# పండిత తేజం "విశ్వ"నాథం శివ్వంపేట శాస్త్రుల పట్ల శృంగేరి జగద్గురువుల వాత్సల్యం

**- అరుదైన ఆధ్యాత్మిక అనుబంధం**




**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 01:** తెలంగాణ ప్రాంతంలోని చిన్న గ్రామమైన శివ్వంపేట,వేదశాస్త్ర పాండిత్యానికి కేంద్రబిందువుగా నిలిచిన గ్రామంగా విశిష్ట స్థానం సంపాదించింది. ఈ ప్రాంతానికే ఖ్యాతి తెచ్చిన మహనీయుడు బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మ (విశ్వనాథ శాస్త్రి). వేద, శాస్త్ర,సాహిత్య,వ్యాకరణ,మీమాంస,ఆయుర్వేద రంగాలలో అపార పాండిత్యం సంపాదించి శృంగేరి శారదా పీఠం జగద్గురువుల అనుగ్రహానికి పాత్రులయ్యారు. విశ్వనాథ శాస్త్రి పట్ల అభినవ విద్యాతీర్థ మహాస్వామి వారికి, అలాగే ప్రస్తుత పీఠాధిపతి భారతీతీర్థ మహాస్వామి వారికి విశేష వాత్సల్యం ఉండేది. తెలుగునాట మహాపండితుడిగా కీర్తి గడించిన ఆయనకు హైదరాబాద్‌లో గజారోహణ సత్కారం లభించడం ఆయన పాండిత్యానికి నిదర్శనం. శృంగేరి జగద్గురువులపై అపార గురుభక్తి కలిగిన శాస్త్రిగ,వారి ఆశీస్సులతో సుమారు 50 ఏళ్ల క్రితమే శివ్వంపేటలో వేదవిద్యా పీఠాన్ని స్థాపించారు.




**జగద్గురువుల శివ్వంపేట పర్యటనలు**

1961లో అభినవ విద్యాతీర్థ మహాస్వామి వారు శివ్వంపేట గ్రామానికి విచ్చేసి మూడు రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించారు. తమ గురువైన చంద్రశేఖర భారతీ మహాస్వామి వారి ఆరాధనను అక్కడే నిర్వహించడం మెదక్ జిల్లా వాసుల పుణ్యఫలంగా నిలిచింది. 1985లో భారతీతీర్థ మహాస్వామి వారు కూడా శివ్వంపేటకు విచ్చేసి వేదవిద్యాపీఠ భవనానికి శిలాన్యాసం చేశారు.

**తెలంగాణలో వేదవిద్యా పునరుద్ధరణ:**

నైజాం కాలంలో తెలంగాణ ప్రజల సామర్థ్యంపై వచ్చిన విమర్శలు శాస్త్రిని కలిచివేశాయి. ముఖ్యంగా వేదశాస్త్రాలలో తెలంగాణ వారికి పరిజ్ఞానం లేదనే విమర్శలకు సమాధానంగా 1970 ప్రాంతంలో పురోహిత,బ్రాహ్మణ వేదవిద్యాపీఠాన్ని ప్రారంభించారు. 22 సంవత్సరాలపాటు నిరంతరంగా నడిపి అనేకమందిని వేదపండితులుగా తీర్చిదిద్దారు. అదేవిధంగా శ్రీ శంకరాద్వైత సంస్కృత పాఠశాల లను స్థాపించి సనాతన ధర్మ ప్రచారానికి కృషి చేశారు. 1985లో నల్లకుంట శంకరమఠంలో జరిగిన గణపతి వాక్యార్థ మహాసభల్లో విశ్వనాథ శాస్త్రి కుమారులు పాల్గొని ఆనందమయా ధికరణంపై వాక్యార్థం చేయగా జగద్గురువులు సంతోషించి శివ్వంపేటకు విచ్చేయాలని ప్రకటించారు. మూడు రోజుల విజయయాత్రలో భాగంగా భారతీతీర్థ మహాస్వామి వారు వేదవిద్యాపీఠ భవనానికి శిలాన్యాసం చేయడం గ్రామ చరిత్రలో విశేష ఘట్టంగా నిలిచింది.

**నిరంతర ధార్మిక బంధం:**

గత 65 ఏళ్లుగా మెదక్ జిల్లా శృంగేరి పీఠం మధ్య ఆధ్యాత్మిక అనుబంధం కొనసాగుతోంది. ప్రస్తుతం జగద్గురు విధుశేఖర భారతి మహాస్వామి తెలంగాణ ప్రాంతంలో విజయయాత్ర కొనసాగిస్తున్న వేళ,శివ్వంపేట గ్రామానికి శృంగేరితో ఉన్న ఆత్మీయ బంధం మరోసారి గుర్తుకువస్తోంది. శివ్వంపేట గ్రామం,తన ఆధ్యాత్మిక వారసత్వంతో తెలంగాణలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గురుభక్తి,జగద్గురువుల వాత్సల్యం- ఈ రెండూ ఈ అనుబంధానికి చిరస్మరణీయ చిహ్నాలుగా నిలిచాయి.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రిన్సిపాల్ రాముడు

**కల్హే ర్. 1.మార్చ్ . ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారంకి నియోజకవర్గ లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ (బాయ్స్--1) నారాయణఖేడ్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ రాములు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక వినూత్న నమూనాలను రూపొందించి ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి, శక్తి సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన నమూనాలను అందరినీ ఆకట్టుకున్నాయి. ఉత్తమ నమూనాలు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. పాఠశాల విజ్ఞనశాస్త్రం ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి మరియు ఆస్రా సుల్తానా లను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి సి.వి రామన్ లాంటి శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. విజ్ఞానం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ సంజీవ్ నాయక్, స్కూల్ కోఆర్డినేటర్ మొహమ్మద్ జాకిర్, పీ.ఈ.టి అజీజ్, పీడీ సంతోష్. ఉపాధ్యాయులు నవనీత, బుజమ్మ, సుధీర్, రవీందర్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మెదక్ జిల్లాలో జూదంపై ఉక్కుపాదం టాస్క్ ఫోర్స్ దాడుల్లో 9 మంది జూదరుల అరెస్ట్

**- రూ.28,296 నగదు, 6 మొబైల్ ఫోన్లు, కారు, 5 బైక్ లు స్వాధీనం**

**- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**

**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 01:** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బుజరంపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై ఆదివారం టాస్కోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి 9 మందిని అదుపులోకి తీసుకోని, అరెస్ట్ చేశామని టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారంతో ఇట్టి ఆపరేషన్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద 28,296 నగదు, సెల్ఫోన్లు, ద్విచక్ర వాహనాలు, కారు తో పాటు వద్ద ఎల్లం, వంజరి మల్లేశం, ఉసికె దుర్గేష్, బక్క వీరేశం, మహంకాళి ప్రకాష్, గుడాల హరి, పంది ముక్కుల రామ్ శశిధర్ గౌడ్, గంగారాం మల్లేశం, జాతిగరి కృష్ణలు గా గుర్తించారు. ఈ సందర్భంగా కౌడిపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు " నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# దేశం లోని యువతలో మానసిక అనారోగ్యం అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌తో దెబ్బ





**కల్హేర్. 1.మార్చి. ప్రజా. జ్యోతి:**
మేధోపరమైన పనితీరు సైతం తగ్గుతోంది అంతర్జాతీయ అధ్యయనంలో వెల్లడి ఇలా చెప్పుకుంటూ పోతే ఈ అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ జాబితా పెద్దగానే ఉంటుంది. యువతలో ఉత్పాదకత, భావోద్వేగ స్థిరత్వం తగ్గడానికి వీటి వినియోగం ప్రధాన కారణమని ఒక అధ్యయనంలో తేలింది. పని చేసే జనాభా ఎక్కువగా ఉన్న భారత్ వంటి దేశాలకు ఇది ఆందోళన కలిగించే విషయం.గ్లోబల్ మైండ్ ప్రాజెక్ట్ కింద వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే సేపియన్ ల్యాబ్స్ విడుదల చేసిన గ్లోబల్ మైండ్ హెల్త్ 2025 నివేదిక ప్రకారం.. అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ ప్రభావం కేవలం ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులకే పరిమితం కాలేదు. మానసిక, మేధోపరమైన పనితీరు తగ్గడానికి కూడా కారణమవుతున్నాయని కొత్త ఆధారాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా 18-34 ఏళ్ల వయస్సు వారిలో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. **యువతపైనే ప్రభావం..** ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ వినియోగిస్తున్న 18-34 ఏళ్ల మధ్య వయస్సు గల యువతలో 41% మంది వైద్యపరంగా నిర్ధారించదగిన తీవ్రమైన మానసిక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నారు. 55 ఏళ్లు పైబడిన వారితో పోలిస్తే రోజువారీ జీవితంలో ఉత్పాదకతతో పనిచేయడంలో తీవ్ర ఆటంకాలు ఎదురయ్యాయని నివేదించిన యువత దాదాపు నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. 2024-25 మధ్య 85 దేశాల్లో నిర్వహించిన ఈ అధ్యయనం ప్రజల అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగ తీరుతెన్నులను పరిశీలించింది. 18-34 ఏళ్ల వయస్సు గలవారు 2,18,190 మంది, 55 ఏళ్లు పైబడిన వారు 250000 మంది ఇందులో పాల్గొన్నారు. ప్రతికూలత పెంచుతోంది. యువతలో ఎదురవుతున్న మొత్తం మానసిక అనారోగ్య సమస్యల్లో 15-20% వరకు కేవలం అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను తరచుగా తీసుకోవడం వల్లేనని అధ్యయనం అంచనా వేస్తోంది. ఈ ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రధానంగా కుంగుబాటు లక్షణాలతోపాటు, భావోద్వేగ, మేధోపరమైన నియంత్రణ కోల్పోయే సమస్యలు తలెత్తుతున్నాయని గుర్తించారు. వీటి వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల మెరుగైన మానసిక ఆరోగ్య ఫలితాలు కనిపిస్తున్నట్లు తేలింది. ప్రాసెస్ చేసిన ఆహారంలో వాడే రసాయన మిశ్రమాల సంఖ్య, క్లిష్టత దశాబ్ద కాలంలో గణనీయంగా పెరిగాయని, ఇది మన శరీరంపై చూపే ప్రతికూల ప్రభావాన్ని మరింత పెంచుతోందని పరిశోధకులు పేర్కొంటున్నారు. **అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ అంటే..** తయారీ కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఉత్పత్తి అయిన ఆహార పదార్థాలు. వీటిలో కొవ్వు, చక్కెర, ఉప్పు పరిమాణాలు చాలా ఎక్కువగా ఉంటాయి. సహజ ఆహార పోషకాలు చాలా తక్కువ. ఇవి సాధారణంగా ఐదు లేదా అంతకంటే ఎక్కువ పదార్థాల మిశ్రమంతో తయారవుతాయి. వీటిలో ఆహారాన్ని ఎక్కువ కాలం మన్నికగా ఉంచే ప్రిజర్వేటివ్స్; నూనె; నీటిని చిక్కటి, సమాన మిశ్రమంగా ఉంచే ఎమల్సిఫైయర్స్; తీపిని ఇచ్చే స్వీటెనర్స్; కృత్రిమ రంగులు, రుచులు ఉంటాయి.

# డబ్బుల కోసం భార్యను పారతో బాది హత్య

## చేగుంటలో భార్య హత్య, నిందితుడి అరెస్ట్

**- రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్**



**మెదక్ చేగుంట(ప్రజాజ్యోతి ) మార్చి 01:**
డబ్బుల కోసం భార్యను పారతో కొట్టి హత్య చేసిన కేసును రామాయంపేట పోలీసులుచాకచక్యంగా చేధించారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు. 2015 సంవత్సరంలో మృతురాలు వరలక్ష్మి నిందితుడు ముత్తా త్రిమూర్తులకు రెండో వివాహం జరిగింది. వివాహం అనంతరం ఇల్లరికం వచ్చి చేగుంటలో నివాసం ఉంటున్నారు. వీరికి కుమారుడు ఉన్నాడు. తరుచూ డబ్బు కోసం గొడవలు అవుతున్న నేపథ్యంలో ఆమెను హత్యచేయాలని నిర్ణయించు కున్నాడు. ఫిబ్రవరి 21. న అర్ధరాత్రి భార్య, కుమారుడు నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న పారతో వరలక్ష్మి తలపై దాడి చేయగా అక్కడిక్కడేమృతిచెందినట్లు తెలిపారు. కాగా ప్రత్యేక నిఘా బృందంతో ఆదివారం చేగుంట బస్టాండ్ వద్ద పోలీసులు నిందితుని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి పుస్తెలతాడు, రెండు సెల్ఫోన్ లు స్వాధీనం చేసుకొని జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. కేసును చేధించిన పోలీస్ సిబ్బందికి ఆయన అభినందించారు.

# విశ్వగురు శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ 82వ జయంతి వేడుకలు మార్చి 5న

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 01:**
పాల్గుణ బహుళ గురువారం (బృహస్పతి వారం) మార్చి 5వ తేదీన విశ్వగురు శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ వారి 82వ జన్మదినోత్సవం పురస్కరించుకుని శ్రీ గురు పీఠం గూడూర్‌లోని శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం,శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ జి.శివకుమార్ గౌడ్ తెలిపారు. సాక్షాత్తు దత్తాత్రేయ స్వరూపులైన స్వామీజీ జన్మదిన నిన్న పురస్కరించుకొని పాదుకాభిషేకం అత్యంత వైభవంగా జరగనుంది. ఉదయం 6:30 గంటలకు ప్రారంభమయ్యే షిరిడి సాయి కాకడ ఆరతితో కార్యక్రమాలు ఆరంభమవుతాయి. అనంతరం శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కలియుగ దత్తావతారుల గురుపరంపర దేవతామూర్తుల పంచాయతనం ఆరతులు,విశ్వ గురువుల పాదుకాభిషేకం,అష్టోత్తర అర్చనలు భక్తుల సమక్షంలో నిర్వహించబడతాయి. అలాగే గుంటూరులోని విశ్వనగర్‌లో ఉన్న విశ్వ గురు పీఠంలో మార్చి 4 మరియు 5 తేదీలలో యాగాలు,స్వామి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు కన్నుల పండుగగా జరుగనున్నాయి. జన్మదిన వేడుకల రోజున విచ్చేసిన భక్తులందరికీ స్వామీజీ పేరుపేరునా ఆశీర్వచనాలు అందించనున్నారు అని వారు విలేకరులతో మాట్లాడుతూ అన్నారు,



# ఆదిశక్తి పరాశక్తి నీకు వందనం-అమ్మా.. వనదుర్గమ్మా.. చల్లంగా చూడమ్మా

**- భక్తులతో జనసంద్రమైన ఏడుపాయల క్షేత్రం-వనదుర్గమ్మకు చెల్లించుకున్న భక్తులు పలు మొక్కులు**

**- మంజీరాలో పుణ్య స్నానమాచరించి అమ్మ దర్శనానికి బారులు**



**మెదక్ పాపన్నపేట ( ప్రజాజ్యోతి ) మార్చి 01 :**
ఎటు చూసినా జనమే జనం.అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం.. ఆలయం చుట్టూ పచ్చని చెట్లు, గలగల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం సొంతం. ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రంమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, సారెతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. వెండి కళ్ళు, కిరీటం, హారంతో అమ్మవారు భక్తులకు శోభాయమానంగా దర్శనమిచ్చా రు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల్ల మధ్య బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వనదుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్వహణాధికారి వీరేశం,సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు. ఉదయాన్నే దర్శనానికి విచ్చేసిన జిల్లా మాజీ కలెక్టర్, రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ కమీషనర్ రాహుల్ రాజ్ దంపతులను ఈఓ ఆహ్వానించి అమ్మ దర్శనం అనంతరం సత్కరించి ప్రసాదం అందజేశారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్లకల్ లో తొమ్మిదో తరగతి ఇద్దరు విద్యార్థులు సమీక్ష,

### -ఐశ్వర్య లు మోడల్ ఐక్యరాజ్య సమితి పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు

**మనోహరాబాద్, మార్చ్ 01,( ప్రజా జ్యోతి):** మండలంలోని కల్లకల్, హరికృష్ణ తెలిపినారు. ఈ కార్యక్రమానికి గైడ్ టీచర్లుగా సోషల్ ఉపాధ్యాయులు స్వరూప రాణి, కవిత ఉన్నారని తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలల కార్యక్రమాల్లో భాగంగా సోషల్ ఫోరం సహకారంతో మోడల్ ఐక్యరాజ్యసమితి పోటీలు శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి విజయ ఆధ్వర్యంలో మెదక్ కలెక్టరేట్ భవన్లో నిర్వహించినారు. విద్యార్థులు 56 దేశాల ప్రతినిధులుగా, అంతర్జాతీయ జర్నలిస్టులుగా చర్చల్లో పాల్గొన్నారు. వీరిలో 11 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినారు ఇందులో ఇద్దరు విద్యార్థులు మన పాఠశాలకు చెందినవారు కావడం పట్ల జిల్లా విద్యాధికారి విజయ అభినందించినారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేసినారు.



## అక్రమ మద్యం రవాణా, బెల్టు షాపులపై పోలీసులకు ఫిర్యాదు

**రాయికోడ్ మార్చి01 (ప్రజాజ్యోతి ):** సంగారెడ్డి జిల్లా, రాయికోడు మండలంలో అక్రమ మద్యం రవాణా మరియు బెల్టు షాపుల నిర్వహణ పెరుగుతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని కొన్ని వైన్స్ నిర్వాహకులు అనుమతి లేకుండా లైసెన్స్ నిబంధనలకు విరుద్ధంగా మద్యం రవాణా చేస్తూ, బెల్టు షాపుల ద్వారా అక్రమంగా విక్రయాలు జరుపుతున్నారని ఆరోపిస్తూ, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పిప్పడ్ పల్లి మోహన్ పూర్తి ఆధారాలతో పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, వైన్స్ షాపుల నుంచి మద్యం వాహనాల్లో తరలించి గ్రామాల్లోని బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం ఉంది. దీని వల్ల యువత తప్పుదారి పట్టడం, గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం కలగడం జరుగుతోందని ఫిర్యాదుదారులు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన పోలీసులు విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. అక్రమ మద్యం రవాణా, బెల్టు షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## రామాయంపేటలో జిల్లా స్థాయి యూత్ స్పోర్ట్స్

**యువకుల వాలీబాల్ గర్ల్స్ కబడ్డీ 100 మీటర్లు 200 మీటర్ల పరుగు పందాలు**

**షటిల్ ఫుట్బాల్ పోటీలు ప్రారంభించనున్న ఉమ్మడి జిల్లా జిల్లామై భారత్ కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి**

**ముఖ్య అతిథిగా గజవాడ లావణ్య నాగరాజు**




**ప్రజా జ్యోతి రామాయంపేట మార్చి 1:** రామాయంపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నేడు మై భారత్ యువ భారత్ యువజన సర్వీసుల క్రీడల అవేర్నెస్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బాలికలకు కబడ్డీ రన్నింగ్ పోటీలు యువకులకు వాలీబాల్ సెటిల్ ఫుట్బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్టు స్థానిక యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మూడు నెలలకు ఒకసారి క్రీడలు మరియు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగానే జిల్లాస్థాయి యువజన క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ పోటీలలో 15 బాలికల కబడ్డీ జట్లు 15 యువకుల వాలీబాల్ జట్టు పాల్గొంటున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మై భారత్ యువ భారత్ కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు పాల్గొంటున్నట్టు ఆయన తెలిపారు.

# వి6 రిపోర్టర్ నటరాజ్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెదక్ ఎంపీ



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 01:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన వి6 రిపోర్టర్ పెద్దగోని నటరాజ్ గౌడ్ గారి జన్మదినం సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవినేని రఘునందన్ రావు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. శివ్వంపేట లో నిర్వహించిన బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మ శతజయంతి ఉత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంగా ఎంపీ నటరాజ్ గౌడ్ ని అభినందించి,ఆయన్ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,శివ్వంపేట మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్,బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ వెంకన్న గారి కొండల్ రావు,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు మామిడి నర్సారెడ్డి,శివ్వంపేట గ్రామ సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాల లక్ష్మీనరసయ్య,దొడ్ల అశోక్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాత్రికేయ బృందం బొడ్డు రవి,అబ్దుల్ అజీజ్,వజ్జరాజు,బాసంపల్లి పోచ గౌడ్, బాలేష్,సానే ఆనంద్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. శివ్వంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నటరాజ్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మిత్రులు వజ్జ నగేష్,బాసంపల్లి నర్సింలు గౌడ్,గొల్ల ఆంజనేయులు,నీరుడు కృష్ణ, సుధాకర్ గౌడ్,ఆంజనేయులు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, మిత్రులు నటరాజ్ గౌడ్ జర్నలిజం రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# నర్సాపూర్‌లో 'సిగ్నల్' జోరు.. ట్రాఫిక్ 'హైదరాబాద్' తీరు

**- సమర్థంగా పనిచేస్తున్న సిగ్నలింగ్ వ్యవస్థ- ఆదివారం కావడంతో ఏడుపాయల భక్తుల రద్దీ**

**- ప్రధాన కూడలి వద్ద బారులు తీరుతున్న వాహనాలు**





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడింది. వాహనదారుల భద్రత దృష్ట్యా ప్రభుత్వం లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సిగ్నలింగ్ వ్యవస్థ ప్రస్తుతం సమర్థవంతంగా పనిచేస్తోంది. గతంలో నియంత్రిక తరచూ మరమ్మతులకు గురికావడంతో వాహనదారులు ఎవరికి తోచినట్లు వారు ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురయ్యేవారు. అయితే ప్రస్తుతం సిగ్నల్స్ క్రమపద్ధతిలో పనిచేస్తుండటంతో ప్రయాణికులు క్షేమంగా చౌరస్తాను దాటుతున్నారు. **మహానగరాన్ని తలపిస్తున్న రద్దీ.!** సిగ్నల్ వ్యవస్థ పకడ్బందీగా అమలు కావడంతో పట్టణంలో ఎన్నడూ లేని విధంగా వాహనాలు బారులు తీరుతున్నాయి. ముఖ్యంగా ఆదివారం సెలవు దినం కావడంతో హైదరాబాద్ జంట నగరాల నుండి మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా మాత దర్శనానికి వెళ్లే భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. తిరుగు ప్రయాణంలో వాహనాలన్నీ నర్సాపూర్ కూడలి వద్దకు చేరుకోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి, దృశ్యాలన్నీ హైదరాబాద్ మహా నగర చౌరస్తాలను తలపిస్తున్నాయి. సిగ్నల్స్ పడగానే వాహనదారులు క్రమశిక్షణతో వేచి ఉండటం, గ్రీన్ సిగ్నల్ రాగానే ఎవరి మార్గంలో వారు వెళ్లడం వల్ల గందరగోళం తగ్గింది. ప్రభుత్వ నిధుల వెచ్చింపు సార్థకమైందని, దీనివల్ల స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు కూడా భద్రత చేకూరిందని పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బొమ్మ రెడ్డి గూడెం గ్రామాన్ని సందర్శించిన ఇన్కమ్ ట్యాక్స్ జాయింట్ కమీషనర్ సుధాకర్ నాయక్

**అందోలు, మార్చి01, (ప్రజాజ్యోతి):** అందోలు నియోజకవర్గ పరిధిలోని చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెం గ్రామాన్ని ఆదివారం ఇన్కమ్ ట్యాక్స్ జాయింట్ కమీషనర్ డాక్టర్ సుధాకర్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో కలియ తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు. గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి టిఫిన్ చేశారు. అనంతరం గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో జరిగిన శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ ఐక్యమత్యంతో కలిసి మెలిసి ప్రతి ఆదివారం శ్రమదానం నిర్వహించాలని, తద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, వార్డు సభ్యులు గోపాల్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్, బ్రహ్మానంద రెడ్డి, గోపాల్ రెడ్డి, గణపతి నాయక్, కిట్టు, సర్వన్, నందులాల్, సురేష్, శ్రీనివాస్, ఆంజనేయులు, నర్సింహా, రాజు, నరేందర్, ఆనంద్, సంతోష్, విజయ్, సంగ్య, లోకేష్, బాల, సుభాష్, అవినాష్, విగ్య, హీరసింగ్ లు పాల్గొన్నారు.



# శ్రీ విశ్వనాథ శాస్త్రికి శతజయంతి వేడుకల్లో ఘన నివాళులు



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 01:** ప్రముఖ వేద పండితులు శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి శతజయంతి ఉత్సవాలు ఆదివారం శివ్వంపేటలోని బగలాముఖి శక్తిపీఠం దేవాలయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరై శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే ప్రముఖులు నాయకులు గ్రామస్తులు ఈ శత జయంతి ఉత్సవాలు పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు, వారి వేద సేవలు, ధార్మిక సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రుల దేవదత్త శర్మ, శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, శాస్త్రుల వామన శర్మ, లతో పాటు పలువురు వక్తలు శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి వేద పాండిత్యం, ధార్మిక సేవలు సదా స్మరణీయమని పేర్కొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ పోరు- విజేతలకు నగదు బహుమతి

**- చందు ఫిట్‌నెస్ అండ్ జిమ్ ఆధ్వర్యంలో ఛాంపియన్‌షిప్**

**-పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నేత మురళీధర్ యాదవ్**




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) :** నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని చందు ఫిట్‌నెస్ అండ్ జిమ్ వేదికగా ఆదివారం జిల్లా స్థాయి ఓపెన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. డబ్ల్యూపీసీ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్ పోటీలకు క్రీడాకారులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్ అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఈ సందర్భంగా మురళీ యాదవ్ పేర్కొన్నారు. స్థానికంగా ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన 'స్ట్రాంగ్ మెన్' మరియు 'స్ట్రాంగ్ ఉమెన్' విజేతలకు అజయ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15,000 నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్, మాజీ సర్పంచ్ రమణారావు, కౌన్సిలర్లు శ్రీకాంత్, నిరంజన్, నాయకులు కొండి కుమార్, మహేష్, జిమ్ నిర్వాహకులు చందు, డబ్ల్యూపీసీ తెలంగాణ సభ్యులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.




# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం: సీనియర్ల ర్యాగింగ్ ఆరోపణలు




**మహబూబాబాద్ జిల్లా, మార్చి 1: గూడూరు 1 మార్చి 26 ప్రజా జ్యోతి:** గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం ఉదయం షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. 8వ తరగతి విద్యార్థిని సీనియర్ల ర్యాగింగ్ కారణంగా మనస్తాపానికి గురై, 16 ఐరన్ మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బొల్లెపల్లి గ్రామానికి చెందిన ఈ విద్యార్థిని పాఠశాల సిబ్బంది త్వరగా గమనించి, సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆమెకు చికిత్స కొనసాగుతోంది. ర్యాగింగ్ ఆరోపణలపై పాఠశాల యాజమాన్యం అంతర్గత విచారణ చేపట్టింది. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, స్థానికులు విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వేయాలని కోరుతున్నారు. ఈ సంఘటన విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణ, కౌన్సెలింగ్ వ్యవస్థల అవసరాన్ని మరోసారి హైలైట్ చేసింది.



# మాదిగ అమరవీరుల దినోత్సవం



**కేసముద్రం, మార్చి 01(ప్రజా జ్యోతి):** కేసముద్రం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమం చేసిన మాదిగ అమరవీరులను గుర్తు చేస్తూ ఏబిసిడి వర్గీకరణ కోసం తమ ప్రాణాలను సాధన చేసి వర్గీకరణ సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ కు ఉందన్నారు. ఆవిర్భావం నటినుండి ఇప్పటివరకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కొనసాగిన ఉద్యమం సాధించిన ఫలితాలను గుర్తు చేస్తూ మందకృష్ణ మాదిగ ఆశలు ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వల్లందాస్ శ్రీనాథ్ మాదిగ, ఏర్పుల లెనిన్ మాదిగ, మహేష్, ఈదురు సామెల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల కృతజ్ఞత సభ



**దోర్నకల్ మార్చి 01 ప్రజా జ్యోతి:-** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాల్ని పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన దిశగా మరో అడుగు ముందుకు వేశారు. ప్రభుత్వ హామీల అమలుకు న్యాయస్థానం గడువు విధించడంతో ఉద్యమకారుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా కరీంనగర్ గడ్డపై ఉద్యమకారుల కృతజ్ఞత సభ ఘనంగా నిర్వహించారు...తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తున ఎగిసిపడిన కెరటాలై, జైలు గోడలు ముద్దాడి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, అనంతరం తమ హక్కుల సాధన కోసం నిరంతరం ప్రభుత్వాలను విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. 2024 అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని పలు మార్గాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. తాజాగా న్యాయస్థానం ప్రభుత్వం ప్రకటించిన హామీలను నిర్దిష్ట గడువులోగా అమలు చేయాలని ఆదేశించడంతో దశాబ్ద కాల వాంఛ నెరవేరబోతుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి.. ఈ నేపథ్యంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ నేతృత్వంలో భారీ కృతజ్ఞత సభ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు హాజరై ఐక్యతను చాటారు..మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రామారావు ఆధ్వర్యంలో పర్సా నాయక్, కృష్ణమూర్తి, రామ్ చందర్, రవి, మామిడి నాగరాజు, అజ్గర్, కొమురెల్లి, పవన్ తదితరులు సభలో పాల్గొన్నారు.

# గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్

**కేసముద్రం ,మార్చి 01(ప్రజాజ్యోతి):** మండలంలోని పీక్ల తండ గ్రామపంచాయతీ పరిధి బోడగుట్ట తండాకు చెందిన గుగులోత్ యాకుబ్ అరుణ మహబూబాబాద్ పట్టణంలో నూతన గృహ నిర్మాణం చేపట్టగా ఆదివారం నూతన గృహప్రవేశానికి సర్పంచ్ గుగులోత్ ఝాన్సీ నరేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

